తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం 26 మార్చి 2024 | పేజీలు : 08





### ప్రభుత్వ భూములను కొనుగోలు చేసి
# పేదలు మోసపోవద్దు

### ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు రెవిన్యూ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ


- కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదు
- మేడిపల్లి తహసీల్దారు హసీనా వెల్లడి



మేడిపల్లి మండల పరిధిలో విలువైన ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా వాటిని పరిక్షించడమే తన ధ్యేయమని తహసీల్దారు హసీనా స్పష్టం చేశారు. మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ..మండల పరిధిలోని మేడిపల్లి, బోడుప్పల్, పీర్జాదిగూడ, చెంగిచర్ల ప్రాంతాలలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నానని స్పష్టం చేశారు. కొంతమంది కబ్జాదారులు ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని వాటిని తక్కువ ధరలకు పేదవర్గాలకు విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములలో చేపట్టిన నిర్మాణాలను కూల్చివేసి కబ్జాదారులపై క్రిమినల్ కేసులను నమోదు చేస్తున్నామని తహసీల్దారు తెలిపారు. ప్రభుత్వ భూకబ్జాలపై తమకు ఫిర్యాదులు అందిన వెంటనే చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

➤ మెయిన్‌లో..

### విశ్వనగరంలో మరోసారి
## 'ఇండియా ఆర్ట్ ఫెస్టివల్'



హైదరాబాద్ (జనంసాక్షి) : 2011 నుండి న్యూఢిల్లీ, బెంగళూరు, ముంబయిలో ఏటా నిర్వహిస్తున్న ప్రఖ్యాత ఆర్ట్ ఫెస్టివల్ ఇండియా ఆర్ట్ ఫెస్టివల్ (ఐఏఎఫ్) మరోసారి నగరానికి తిరిగి రానుంది. ఐఏఎఫ్ రెండో ఎడిషన్ 2025 ఏప్రిల్ 4 నుండి 6 వరకు రేతిబౌలిలో పీవీ నరసింహా రావు ఎక్స్‌ప్రెస్ వే పిల్లర్ నంబర్ 68 దగ్గరున్న కింగ్స్ క్రౌన్ కన్వెన్షన్‌లో జరుగనుంది. ఈ ఆర్ట్ ఫెస్టివల్ ఏప్రిల్ 4న ఉదయం 11:00 గంటలకు ప్రత్యేక వీఐపీ ప్రివ్యూ తో ప్రారంభమై రాత్రి 8:00 గంటల వరకు జరుగుతుంది. ఏప్రిల్ 5, 6 తేదీల్లో కూడా ఉదయం 11:00 నుంచి రాత్రి 8:00 గంటల వరకు కొనసాగుతుంది. హైదరాబాద్‌లో జరిగే ఐఏఎఫ్ రెండో ఎడిషన్‌లో 25 ఆర్ట్ గ్యాలరీలుంటాయి. 50 మంది దిగ్గజ కళాకారులతో పాటు 200 మంది ప్రముఖ, యువ, ఔత్సాహిక కళాకారుల కళాఖండాలు కనువిందు చేయనున్నాయి. 100 ఎయిర్ కండిషన్డ్ స్టాల్స్ లో కొలువుదీరిన 3,500 వైవిధ్యమైన పెయింటింగ్‌లు, శిల్పాలు సందర్శకులకు కనులపండుగ చేయనున్నాయి.

### చేవెళ్ల నియోజకవర్గంలోని గ్రామాల
## అభివృద్ధికి కృషి చేస్తా
### చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



2

### ఇందిరమ్మ రాజ్యంలో
## ఆశాలపై దౌర్జన్యమా?

- హామీలను అమలు చేయకుండా పోరాడుతున్న మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించడం తగదు
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్



**తాండూరు మార్చి 25(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏడవ హామీ ఏమైందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులకు నిర్బంధాలకు వ్యతిరేకంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తాండూర్ అంబెడ్కర్ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ

➤ మిగతా 2లో..

## బిజీ లైఫ్‌లో మానసిక ఆరోగ్యం ముఖ్యం

- మానసిక ఆరోగ్యాన్ని చేరువ చేయడం అభినందనీయం
- టీ-హబ్ మాజీ సీఈఓ శ్రీనివాసరావు వ్యాఖ్య
- ఇకిగైలోకి మైండ్‌హబ్‌కు స్వాగతం : ఇకిగై క్లినిక్ డైరెక్టర్స్
- మానసిక రుగ్మతలకు బెస్ట్ చికిత్సా కేంద్రం : శిరీష



**హైదరాబాద్, మార్చి 25 (జనంసాక్షి) :** మారుతున్న జీవన విధానంలో, ఉరుకులు పరుగుల జీవనంలో మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యమని, నేటి కాలానికి అది అత్యవసరమని టీ-హబ్ మాజీ సీఈఓ, ఎకో సిస్టమ్ బిల్డర్, ఆంత్రప్రెన్యూర్ మహంకాళి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన కొండాపూర్‌లోని మానసిక రుగ్మతల నివారణ కేంద్రం 'అవిక మైండ్‌హబ్'ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానసిక ఆరోగ్య రంగంలో పనిచేస్తున్న టెక్‌బేస్డ్ కంపెనీ అవికా.. తన సేవలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఇకిగై క్లినిక్‌లో తమ మొదటి ఫిజికల్ థెరపీ సెంటర్ (అవిక మైండ్ హబ్)ని ప్రారంభించుకోవడం గొప్ప విషయమన్నారు. ఇమ్మెరిసెవ్ టెక్నాలజీని (వీఆర్) ఉపయోగించి, నిపుణులు సూచించిన చికిత్సా విధానాలతో చికిత్స అందించడం రోగులకు ఒక కొత్త అనుభూతి ఇస్తుందన్నారు. ఇకిగై పేషెంట్స్‌తో పాటు ఇతరులకు కూడా ఈ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చారని తెలిపారు. నేటి సమాజానికి

### కొత్తూరు నుండి మహంతిపూర్ వరకు
## బీటీ రోడ్డు పనులు ప్రారంభం

- పల్లెదవ ఖానా భవన ప్రారంభోత్సవం
- హాజరైన జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి

2

### తాండూరు మున్సిపల్
## సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావన

- కాగ్నానది పంపుహౌస్ మరమ్మత్తులకు కృషి చేయాలి
- వరద ముంపు ప్రాంతాల రక్షణకు ప్రాధాన్యం కల్పించాలి
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

2

# కొత్తూరు నుండి మహంతిపూర్ వరకు బీటీ రోడ్డు పనులు ప్రారంభం

- పల్లెదవఖానా భవన ప్రారంభోత్సవం
- హాజరైన జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి



**బొంరాస్ పేట,మార్చి 25 (జనం సాక్షి):** మండల పరిధిలోని కొత్తూరు గ్రామం నుండి మహంతిపూర్ వరకు రూ.5.60 కోట్ల వ్యయంతో మంజూరైన బీటీ రోడ్డు నిర్మాణ పనులను ముఖ్యఅతిథిగా వికారాబాద్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి హాజరై ప్రారంభించారు. అనంతరం నూతనంగా నిర్మించిన పల్లె దవాఖాన భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.గ్రామంలో రూ.15 లక్షల వ్యయంతో మంజూరైన సీసీ రోడ్డు అంతర్గత మురుగు కాలువల నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జయకృష్ణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రాంచంద్ర రెడ్డి,వెంకట్ రాములు గౌడ్,అంజిల్ రెడ్డి,దేశ్య నాయక్, మల్లేష్, కిష్టప్ప, మహిపాల్, మహేందర్,భీంరావు, భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు మున్సిపల్ సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావన

- కాగ్నానది పంపుహౌస్ మరమ్మత్తులకు కృషి చేయాలి
- వరధ ముంపు ప్రాంతాల రక్షణకు ప్రాధాన్యం కల్పించాలి
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు మార్చి 25(జనంసాక్షి) :** తాండూరు ప్రాంత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కోరారు. మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తాండూరు సమస్యలపై మరోసారి గళమెత్తారు. తాండూరు మున్సిపల్ పరిధిలో స్థానికులతో పాటు వలసదారులతో లక్షకు పైగా జనాభా నివసిస్తున్నారని సభా దృష్టికి తీసుకువచ్చారు.తాండూరు ప్రాంతానికి మిషన్ భగీరథ ద్వారా తాగునీటిని అందించడం జరుగుతుందని గుర్తుచేశారు. మిషన్ భగీరథ సరఫరా ఆగితే పట్టణ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అయితే గతంలో కాగ్నానదిలోని పంపుహౌస్ ల ద్వారా తాగునీరు సరఫరా జరిగేదని, ఏండ్ల కింద ఏర్పాటు చేసిన పంపుహౌస్‌లో పాత పైపులైన్లు, పాత మోటార్లు కావడంతో మరమ్మత్తులకు ఇబ్బందులు ఎదరువుతున్నాయని వివరించారు. మోటార్ల మరమ్మత్తులకు సామాగ్రి కావాలంటే బోపాల్, హర్యానా వంటి రాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కావున ప్రభుత్వం తాండూరు ప్రాంతంలో తాగునీటి సమస్య లేకుండా చూసేందుకు పంపుహౌస్ మరమ్మత్తులలో భాగంగా కొత్త పైపులై, మోటార్లు మంజూరు చేసేలా చూడాలని కోరారు.

దీంతో పాటు వర్షాకాలం వస్తే తాండూరులోని సాయిపూర్. శాంతినగర్, చించొల్లి రోడ్డు మార్గంలోని ప్రాంతాలు వరధ ముంపుకు గురవుతున్నారని సమావేశం దృష్టికి తెచ్చారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చిలుక వాగు ప్రక్షాళనతో పాటు ప్రాంతాలు వరధ ముంపుకు గురికాకుండా చర్యలు తీసుకునేలా ప్రభుత్వం సహాకారం అందించాలని కోరారు. మరోవైపు తాండూరు ప్రాంత సమస్యలపై ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గళమెత్తడంపై తాండూరు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# ఇఫ్తార్ విందులు మతసామరస్యతకు ప్రతీక

- పండగను అందరు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి
- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి, శ్రీశైల్ రెడ్డి



**తాండూరు మార్చి 25(జనంసాక్షి) :** ఇఫ్తార్ విందులు మతసామరస్యతకు ప్రతీక అని బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి, శ్రీశైల్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. రంజాన్ మాసం సందర్భంగా రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం తాండూరు పట్టణం చెన్ గేష్ పూర్ రోడ్డు మార్గంలోని క్లాసిక్ గార్డెన్లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రోహిత్ రెడ్డి తండ్రి, బీఆర్ఎస్ సీనీయర్ నాయకులు విఠల్ రెడ్డి, బాబాయ్, రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైల్ రెడ్డిలు హాజరయ్యారు.ఈ ఇఫ్తార్ విందుకు తాండూరు పట్టణంతో పాటు వివిధ మండలాలకు చెందిన ముస్లిం సోదరులు భారీ ఎత్తున తరలివచ్చారు. విఠల్ రెడ్డి, శ్రీశైల్ రెడ్డి, పార్టీ నేతలు ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వారు ముస్లిం సోదరులకు పలహారాలు తినిపించి ఉపవాస దీక్షలను విరమింప జేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రంజాన్ పండగలో భాగంగా నిర్వహించే ఇఫ్తార్ విందులు మతసామరస్యతను చాటుతాయన్నారు. పండగను అందరు సంతోషంగా జరుపు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజుగౌడ్, నాయకులు పట్లోళ్ల నర్సింలు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అప్పూ(నయూం), మండలాల అధ్యక్షులు నర్సిరెడ్డి, వీరేందర్ రెడ్డి, పాండురంగా రెడ్డి, మైనార్టీ పెద్దలు యూనుస్ ఖాన్, కమల్ అతహర్, ఖుర్షీద్ హుస్సేన్, ముస్తఫా పటేల్, ముక్తార్ నాజ్, సయ్యద్ షుకూర్, మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

# గంజ్ వ్యాపారస్తుల దాతృత్వం





- చిన్నారి వశిష్ట చికిత్సకు 25వేల ఆర్థిక సహాయం
- ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డా. రవిశంకర్ దంపతులు రూ. 25వేల ఆర్థిక సహాయం.

తాండూరు మార్చి 25(జనంసాక్షి)పది నెలల చిన్నారి వశిష్ట కాలేయ వ్యాధితో బాధపతున్న నేపథ్యం కాలేయ మార్పిడి చికిత్సకై తమ వంతు సహాయం అందించడానికి గంజ్ వ్యాపారస్తులు ముందుకొచ్చారు,చిన్నారి చికిత్స కోసం వారి కుటుంబ సభ్యులకు 25వేల రూపాయలు అందచేశారు.అదేవిధంగా తాండూరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డా. రవిశంకర్ దంపతులు రూ. 25వేల ఆర్థిక సాయం అందజేశారు. శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో డాక్టర్. రవిశంకర్ దంపతులు వ్యక్తిగా చిన్నారి ఆపరేషన్ కోసం సాయం చేశారు. మానవతా దృక్పథంతో డా. రవిశంకర్ దంపతులు చిన్నారి వశిష్ట కోసం సాయం అందించడం పట్ల ఆర్బీఓఎల్ సిఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి వారిని ప్రత్యేకంగా అభినందించారు. చిన్నారికి శస్త్ర చికిత్స విజయవంతగా జరగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ది గ్రేన్ అండ్ సీడ్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట రాములు గౌడ్, కార్యదర్శి పటేల్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో ఆశాలపై దౌర్జన్యమా?

సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఆశా వర్కర్లకు 18000 ఫిక్స్ వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని మార్చి 24 న చలో అసెంబ్లీ కార్యక్రమానికి ఆశా కార్యకర్తలు పిలుపు ఇచ్చారని అన్నారు. ప్రభుత్వం చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా 23 తేదీ నుంచే అర్ధ రాత్రి ఆశా వర్కర్లను అక్రమంగా అదుపులోకి తీసుకున్నారని, చివరికి ఆశా కార్యకర్తల కుటుంబ సభ్యులను వదలకుండా ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. చలో అసెంబ్లీ సందర్భంగా మహిళలు అని చూడకుండా కర్కశంగా వ్యవహరిస్తూ పురుష పోలీసులు అరెస్టు చేశారని విమర్శించారు. అరెస్టు చేసిన ఆశాలను సైతం కొన్ని చోట్ల పోలీసు స్టేషన్ కు తరలించకుండ వాహనాలలో నుంచి మధ్యలోనే ఆశాలని వదిలి వేశారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పోరాడుతున్న మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించడమే ఇందిరమ్మ రాజ్యమా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని ప్రజలు కార్మికుల హక్కుల పరిరక్షణకు హామీగా ఉంటామని చెప్పిన ప్రభుత్వం తన భూస్వామ్య విధానాలను కొనసాగిస్తూ ఉద్యమాలను నిరంకుశంగా అణచి వేస్తున్నదని విమర్శించారు నేటి నిరసన కార్యక్రమాలు సైతం చేయకుండా పలు మండలాల్లో ఆశా వర్కర్లను అడ్డుకోవడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో అశాలకు ఫిక్స్ డ్ వేతనం నిర్ణయించి అమలు చేయాలని లేని పక్షంలో దీర్ఘ కాలం ఉద్యమాలకు సిద్దమవుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తాండూర్ నియోజకవర్గం ఉన్న ఆశ వర్కర్స్ అనిత, రాజేశ్వరి, రాధమ్మ, అరుణ, జగదేవి ,శ్రీదేవి, లక్ష్మి ,శోభ, హేమలత ,కౌసల్య, రమాదేవి, మంగమ్మ, మున్ని, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బిజీ లైఫ్‌లో మానసిక ఆరోగ్యం ముఖ్యం

మానసిక ఆరోగ్యం పెద్ద సమస్యగా మారిన తరుణంలో టెక్నాలజీ ఆధారిత క్లినిక్‌ను తీసుకురావడం మాసికచికిత్సల్లో ఓ విప్లవంగా అభివర్ణించారు. ఈ విధానంతో మానసిక రుగ్మతలను త్వరగా నయం చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ కో-లోకేటెడ్ మోడల్ ద్వారా ఇకిగై, అవిక సంస్థలు కలిసి రోగులకు ఒకేచోట శారీరక, మానసిక సేవలు అందించడం హర్షించదగిన విషయమని శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇకిగై క్లినిక్స్ డైరెక్టర్స్ డాక్టర్ విశ్వనాథ్, డాక్టర్ మణికాంత్ మాట్లాడుతూ.. ఇకిగై క్లినిక్స్‌లో తాము నైతిక విలువలతో కూడిన ఆధునిక, మెరుగైన వైద్యం అదించేందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఇక్కడ డయాబెటిక్ ఫుట్ కేర్, వాస్క్యులర్, ప్లాస్టిక్ సర్జరీకి సంబంధించిన సేవలు అందిస్తామన్నారు. సంపూర్ణ ఆరోగ్యానికి మానసిక ఆరోగ్యం ఎంతో కీలకమని చెప్పారు. అందుకే ఈ రంగంలో ఆధునిక పరికరాలు వాడుతూ నాణ్యమైన సేవలను థెరపీ రూపంలో అందించే అవిక సర్వీసెస్‌ను తమ క్లినిక్‌లో భాగం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. అవిక సహ వ్యవస్థాపకురాలు శిరీష పెయ్యేటి మాట్లాడుతూ.. తమ అవికా మైండ్ హబ్‌లో రోగులకు వర్చువల్ రియాలిటీ (వీఆర్) ఆధారిత థెరపీ, మొబైల్ యాప్, టెలీ థెరపీ వంటి సేవలతో పాటు వ్యక్తి కండీషన్‌కు సరిపడే విధంగా ప్రత్యేకమైన కేర్‌ప్లాన్ తయారు చేయబడుతుందని చెప్పారు. యాంగ్జైటీ, డిప్రెషన్, ఓసీడీ, ఫోబియాస్, స్ట్రెస్ సంబంధిత సమస్యలు ఉన్నవారు ఈ కేర్‌ప్లాన్స్‌ను ఉపయోగించుకోవచ్చని కోరారు. మానసిక సేవలు రీ-ఇమాజిన్ చేసే విధానం ఈ సెంటర్‌లో ప్రతిబింబిస్తుందన్నారు. ప్రజలకు ఉపయోగపడేలా, టెక్నాలజీ ఆధారితంగా అందరికీ అందుబాటులో ఉండేలా నాణ్యమైన, మెరుగైన సేవలను అందించడమే తమ లక్ష్యం అన్నారు. ఇకిగై క్లినిక్స్‌తో దీనికి నాంది పలకడం తమకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. ఇటువంటి కేంద్రాలను హైదరబాద్‌లోనే కాకుండా ఇతర ప్రాంతాల్లో కూడా విస్తరించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు.

# చేవెళ్ల నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా

## చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

**చేవెళ్ల, మార్చి 25 (జనంసాక్షి) :** చేవెళ్ల నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల పట్టణంలో బస్టాండ్ ప్రక్కన రూ.30లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకాలతో చేవెళ్ల నియోజకవర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధిచేసుకుని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు బండారి ఆగి రెడ్డి, మార్కెట్ కమిట్ చైర్మన్ జి పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, నాయకులు పాటి దామోదర్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మల్గారి ల్లారెడ్డి, బేగరి నర్సింలు. టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మంగలి యాదగిరి, బండారి వెంకట్ రెడ్డి, గంగి యాదయ్య, అధికారులు తదితరులున్నారు.

# తెలంగాణ రాష్ట్ర విద్య కమిషన్ సలహాదారులు ఆర్ వెంకట్ రెడ్డికి సన్మానం



**తాండూరు మార్చి 25(జనంసాక్షి) :** రాష్ట్ర విద్య కమిషన్ సలహాదారులు ఆర్ వెంకట్ రెడ్డి నియామకం ఆయిన తరువాత మొట్ట మొదటిసారిగా తాండూరులో క్వాలిటీ ఎడ్యుకేషన్ విత్ టీచర్స్ ఇంటరాక్టివ్ సమావేశానికి హాజరైన సందర్భంలో పెద్దేముల్ మండల్ వైస్ ఎంపీపీ మధులత శ్రీనివాస్, కవయిత్రి మొల్ల కళ వేదిక ఫౌండర్ అధ్యక్షులు కేవీఎం వెంకట్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎన్ జనార్ధన్, ఉపాధ్యాయులు నారాయణ, విద్యార్థులు కలిసి ఘనంగా సన్మానించారు.





# ఉపాధ్యాయ వృత్తికి విరమణ.. సమాజ సేవకు మరో అడుగు

**షాద్ నగర్ (జనంసాక్షి) :**
ఉపాధ్యాయ వృత్తికి విరమణ పొంది సమాజసేవకు మరో అడుగు ముందుకు వేయాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చావ రవి వెంకట్ ఉపాధ్యక్షులు కే.జంగయ్య అన్నారు రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలంలోని రాయికల్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించి మంగళవారం నాడు పదవి విరమణ పొందిన బి.కృష్ణయ్య సుదీర్ఘకాలంగా ఉపాధ్యాయుని గా పనిచేసి ఎంతోమంది విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్ది వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడంలో విశేష కృషి చేశారని విద్యా బోధనతో పాటు ఉపాధ్యాయ ఉద్యమంలో కూడా చురుకుగా పాల్గొని నిబద్ధత కలిగిన కార్యకర్తగా నాయకునిగా మండల స్థాయిలో జిల్లా స్థాయిలో పనిచేసి నీతి నిజాయితీగా ఉంటూ ఆదర్శ ఉపాధ్యాయునిగా తను ఎక్కడ పని చేసిన అక్కడ తనదంటూ ముద్ర వేస్తూ సమాజ అభివృద్ధిలో భాగమై ఉన్నారని అన్నారు వృత్తికి సంఘానికి ఆయన చేసిన కృషిని కొనియాడారు ఉద్యోగ విరమణ అనంతరం పూర్తిగా సమాజసేవకు అంకితమై పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసము వారి హక్కుల సాధన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు రవికుమార్, ఎం.వెంకటప్ప జిల్లా అధ్యక్షులు కె.గోపాల్ నాయక్ సీనియర్ నాయకులు కె.రామ్ దాస్ కిష్టయ్య మాహాబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ గిరిధర్ గౌడ్ మండల విద్యాధికారి టి.మనోహర్ రసూల్ జయమ్మ కార్యదర్శులు వెంకటయ్య, రఘుపాల్, భాగవంత్ రాజ్, నర్సిములు శ్యామలా దేవి, యాదగిరి మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శి ,చంద్రశేఖర్,సత్యం బాలయ్య,కృష్ణ, రవికుమార్ బ్రహ్మచారి,సురేందర్ లక్ష్మీదేవమ్మ , కేశంపేట్ రామకృష్ణ, వినిత్ షాబాద్ నాయకులు శేఖర్ గౌడ్ పాఠశాల సభా అధ్యక్షులు శారదా పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ ధోనీ అజేయమైన పరంపరను మెన్ ఆఫ్ ప్లాటినంతో జరుపుకోండి

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రారంభమైంది. క్రికెటర్లు మైదానంలో సందడి చేస్తుండగా.. అభిమానులు గ్యాలరీలోనూ, టీవీల ముందు సందడి చేస్తున్నారు. ఇది జస్ట్ ఒక గేమ్ మాత్రమే కాదు, అంతకు మించి అని చెప్పవచ్చు. అందుకే అభిమానులకు ఇది ఒక పండగని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఇంకా చెప్పాలంటే ఎంఎస్ దోనీని అభిమానించే ప్రతి ఒక్కరికీ ఇది నమ్మకంతో, సహనంతో, చిరస్మరణీయమైన క్షణాలతో నిర్మితమైన అనుబంధం. ఈ సీజన్‌లో 'మెన్ ఆఫ్ ప్లాటినం – ఎంఎస్ దోనీ సిగ్నేచర్ ఎడిషన్' ధరించండి. చరిత్రలో అత్యుత్తమంగా నిలిచే, ధృడత్వానికి ప్రతీకగా నిలిచే అరుదైన ప్లాటినంతో రూపొందించబడ్డాయి. ఈ ఆభరణాలు కేవలం అలంకరణకు మాత్రమే కావు, అవి దోనీ పట్ల మీ నిబద్ధతకు ప్రతీక. అయన అసమానమైన వారసత్వాన్ని ఘనంగా పాటించే ఓ వినూత్న మార్గం. 95 శాతం స్వచ్ఛమైన ప్లాటినంతో ఈ ప్రత్యేక ఆభరణాలు రూపొందాయి. బ్రేస్‌లెట్, చైన్, రింగ్.. వీటి ప్రతి డిజైన్‌లోనూ చక్కటి శైలి ఉట్టిపడుతుంది. ఈ ఐపీఎల్ సీజన్‌లో మీ గేమ్-డే లుక్‌ను కొత్త స్థాయికి తీసుకెళ్లండి. ప్లాటినం ఆభరణాలతో ధోని లెజెండరీ స్పిరిట్‌ను ప్రతిఫలింపజేసే అద్భుతమైన స్టైల్‌తో ఉండండి.

# ఘనంగా జననేత జన్మదిన వేడుకలు

### తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్,ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**తలకొండపల్లి మార్చి 25(జనంసాక్షి):** తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఆమనగల్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు.పుట్టినరోజు సందర్భంగా ఆమనగల్,వెల్దండ,కడ్తాల్,తలకొండపల్లి,మాడ్గుల్,మండలాలతో పాటు కల్వకుర్తి మున్సిపాలిటీకి చెందిన ఐక్యత పౌండేషన్ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఆమనగల్ పట్టణ కేంద్రంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో రాఘవేందర్ రెడ్డి,కి ఘన స్వాగతం పలికారు,అనంతరం గజమాలతో సత్కరించి,పెద్ద ఎత్తున టపాసులు పేల్చారు.ప్రత్యేకంగా తయారు చేయించిన కేకును సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తో కట్ చేయించి కేకును తినిపించి పూలమాల శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. జన్మదిన వేడుకలకు హాజరైనా ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.నాపై ఎల్లప్పుడూ మీ ప్రేమ అభిమానాలు ఇలాగే ఉండాలని మనసారా కోరుకుంటున్నానని తెలిపారు.నా చివరి శ్వాస వరకు ప్రజలకు సేవ చేస్తానని,ప్రజలందరి సహకారంతో నిరుద్యోగ నిర్మూలనకు,పేదరిక నిర్మూలనకై కృషి చేస్తానని అన్నారు.ఐక్యత పౌండేషన్ ద్వారా విద్య,వైద్యం,ఉపాధి అవకాశాలు ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంగ్లీ రాములు,కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,గుర్రం కేశవులు,మానయ్య,అప్పం శీను,మాజీ సర్పంచ్ నరేందర్ గౌడ్,రాజు,ధనుంజయ్,దాసు,పూసల సత్యం,ఇమ్రాన్,రఘు,రాజేందర్ నాయక్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతికగా పండుగలను జరుపుకోవాలి

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల,మార్చి 25 (జనంసాక్షి) మతసామరస్యానికి ప్రతీకగా పండుగలను జరుపుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్లో చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, డీసీసీ ఉపాఅధ్యక్షుడు ఆగి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. పండుగలను ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చెవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జీ పామేనా భీంభరత్, చేవెళ్ల, ముడిమ్యాల్ పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్. వెంకటేషంగుప్త, రాంరెడ్డి,



భీమయ్య, నాయకులు సున్నపు వసంతం, రెడ్డిశెట్టి మధుసూదనుప్త, కృష్ణారెడ్డి, యాదిరెడ్డి, మల్లారి మల్లారెడ్డి, జూకన్న గారి శ్రీకాంత్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ పైండ్ల మధుసూధన్ రెడ్డి, వినోద్ గౌడ్, మద్దెల శ్రీనివాస్, పెంటారెడ్డి, మంగలి యాదగిరి, గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్, బండారి వెంకట్ రెడ్డి, మైనార్టీ నాయకులు, తదితరులున్నారు.

## బొంరాస్ పేట మండలంలో అక్రమంగా నిల్వ ఉంచిన 19 ట్రాక్టర్లు ఇసుక సీజ్

### ఈనెల 27న బహిరంగ వేలంపాట : తహాశీల్దార్ పద్మావతి

బొంరాస్ పేట,మార్చి 25 (జనం సాక్షి): మండల పరిధిలోని దుప్చర్ల గ్రామ శివారులోని పొలాల్లో రెండు చోట్ల అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను తహాశీల్దార్ పద్మావతి ఆదేశాల మేరకు సీజ్ చేసినట్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ శిరీష తెలిపారు.సీజ్ చేసిన ఇసుకను ఈనెల 27న గురువారం ఉదయం 11 గంటలకు దుప్చర్ల గ్రామంలో బహిరంగ వేలంపాట నిర్వహించడం జరుగుతుందని తహాశీల్దార్ పద్మావతి తెలిపారు.



కనిపించని మైనింగ్,ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని సీఎం రేవంత్ రెడ్డి ఒకవైపు అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పలుమార్లు రెవిన్యూ,పోలీసు అధికారులు దాడులు నిర్వహించారు.ఇసుక రవాణాను అరికట్టాల్సిన మైనింగ్,ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఎక్కడ కనిపించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### లక్ష్మీ నరసింహ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి నాయకులు.

**శంషాబాద్, మార్చి 25 (జనంసాక్షి) :** మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరి బస్తీలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి 10వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు చేవెళ్ల మహేందర్, మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, అంజన్ కుమార్ గౌడ్, పొల్యూషన్ బోర్డ్ మాజీ సభ్యులు కోలన్ ప్రదీప్ కుమార్ రెడ్డి, లక్ష్మీనరసింహ స్వామి వారి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బాత్కు శ్రీనివాస్ యాదవ్, గోవర్ధన్ రెడ్డి, వేమా రెడ్డి, జగ్జీవన్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి రాహుల్, బిజెపి నాయకులు వీరేందర్ రెడ్డి, కుమ్మరి మహేష్, కుమ్మరి చిన్న, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

### కెఎన్ఆర్ కాలనీలో 10 లక్షల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం



**జవహర్ నగర్, మార్చి 24 (జనంసాక్షి):** జవహర్ నగర్ నగరపాలక సంస్థ పరిధిలోని కె.ఎన్.ఆర్ కాలనీవాసుల స్వంత నిధులతో, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ సహకారంతో 10 లక్షల వ్యయంతో 260 మీటర్ల విస్తీర్ణంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభమయ్యాయి. పనులకు శంకుస్థాపన చేసిన మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ, "కాలనీవాసుల అభివృద్ధి కోసం ఎప్పుడూ ముందుంటానని డ్రైనేజీ సమస్య లేకుండా సుందరమైన కాలనీగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవ్, సింగన్న బాలరాజు, అశోక్ గుప్తా, రాములు, రాజు గౌడ్, శంకర్, పందిరి శ్రీనివాస్, మోహన్, రాజు, యాదలక్ష్మి, యాకమ్మ తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, మార్చి 24 (జనంసాక్షి):**
రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సమరయస్యానికి ప్రతీక అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మంచాల మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహ్మద్ బురాన్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని, అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని కోరారు. మత పెద్దలతో ప్రత్యేక ప్రార్థన నిర్వహించిన.. అనంతరం ముస్లిం సోదరులకు ఉపవాస దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో మంచాల మండల మాజీ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ సలాం, ఆజాద్ ,చీదేడు మాజీ సర్పంచ్ బైరిక రమాకాంత్ రెడ్డి, గుడ్డిమల్ల చంద్రయ్య ,మార సురేష్ ,ఎన్నిదుల సురేష్ ,మహ్మద్ ఇమ్రాన్, అజీమ్, గఫార్, ఇర్ఫాన్, పాండాల శ్రీనివాస్ ,దూసరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అంజలి గార్డెన్స్ వీధుల్లో సమస్యలపై కదం తొక్కిన భారాస



**రాజేంద్రనగర్, మార్చి 25 (జనంసాక్షి) :** ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట భారాస నాయకులు మంగళవారం భారాస అధ్యక్షుడు సీతా రాం దూళిపాళ్ల ఆధ్వర్యంలో అంజలీ గార్డెన్ వీధుల్లో పర్యటించారు. పలు సమస్యలపై కాలనీవాసులు వారి దృష్టికి తీసుకువచ్చారు సమస్యలుగా లాంకో హిల్స్ సమీపంలో ఉన్న 132 కె.వి సబ్ స్టేషన్ ప్రక్కన వస్తున్న టీం ఫోర్ బహుళ అంతస్తుల సముదాయం వారు సరియైన సాంకేతిక పద్ధతులు అవలంబించ కుండా డ్రైనేజ్ పైప్ లైన్ వేసిన కారణంగా ఇప్పటికీ నాలుగు సార్లు రోడ్డు కుంగిపోవడం జరిగిందని, ఈ విషయం గూర్చి పలుమార్లు అధికారుల దృష్టికి తెచ్చి నప్పటికీ తూతూ మంత్రంగా రోడ్డుపై ప్యాచ్ వర్క్ చేసి మ మః అనిపించుకొన్ను కారణంగా మొత్తం రోడ్డంతా గుంతల మయంగా ఉందని, హైదరాబాద్ వాటర్ వర్క్స్ వారు ఒక నిర్దీత సమయం లేకుండా నీటిని వదులుతున్నారని, పుప్పాలగూడ మెయిన్ రోడ్డు నుంచి అంజలి గార్డెన్స్ మీదగా లాంకో హిల్స్ తదితర ప్రాంతాలకు వచ్చి వెళ్లే వాహనాల సంఖ్య గణనీయంగా ఉండడంతో స్థానికులు తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా హనుమాన్ గుడి వద్ద తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకొంది.. వారాంతపు సంత పుప్పాలగూడ మెయిన్ రోడ్ లో ఉన్న ఇండ్ల గేట్లు ముందు ఉన్న స్థలంలో తమ వ్యాపార కార్యక్రమాలు సాగిస్తున్న కారణంగా స్థానికులకు ఇళ్లలోంచి బయటికి రావాలంటే తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇళ్లు గలవారు చెత్తను పోగుచేసి వీది చివర వేయడం, అట్టి చెత్త వెంట వెంటనే తీయకుండా వారంకు ఒకసారి తీయడం వలన దుర్గంధంతో స్థానికులు అనారోగ్యం పాలవుతు న్నారు. వీధి దీపాలు సరిగ్గా వెలగకపోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఏ రకమైన నోటీసు గానీ సమాచారం గానీ ఇవ్వ కుండా ప్రస్తుతం మార్కెట్ ధర అనుసారంగా ఇంటి పన్ను విపరీతం గా పెంచిన కారణంగా స్థానికులు మున్సిపాలిటీ చర్యలను విమర్శిస్తు న్నారు. పై విషయాలు మున్సిపాలిటీ వారి దృష్టికి తీసుకు వెళ్లినప్పటికి చర్యలు చేపట్టే లేదని స్థానికులు వాపోయారు. కావున సమస్యలకు పరిష్కార దిశగా సంబంధిత ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టాలని మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబగళ్ళ ధన్‌రాజ్, నరేందర్, ఉపేందర్ నాథ్ రెడ్డి, విఠల్, కిరణ్ యాలాల, మల్లేష్, ప్రవీణ్, సుమనలిని, శ్రీధర్, రమణ మూర్తి పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస పథకాన్ని అర్హులంతా సద్వినియోగం చేసుకోండి

**పిఎసి చైర్మన్ అరికపూడి పిలుపు**



**శేరిలింగంపల్లి, మార్చి 25 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా యువశక్తి వికాసం కోసం ప్రవేశపెడుతున్న రాజీవ్ యువ వికాస పథకాన్ని అర్హులైన ప్రతి యువ నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవడం ద్వారా వాళ్ల జీవితాలను సరిదిద్దుకోవా ల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పిలుపునిచ్చారు. ఈ మేరకు శేరిలింగంపల్లిలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతలో ఆత్మవిశ్వాసం నింపడా నికి, వారిని వివిధ రంగాలలో రాణింపజేసి యువ పారిశ్రామిక వేత్తలుగా, సంపద సృష్టికర్తలుగా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. రాజీవ్ యువ వికాస పథకం నమోదుకు ఏప్రిల్ 5వ తేది చివరి తేది అని సమయాన్ని దృష్టిలో పెట్టుకొని వీలైనంత ఎక్కువమంది రాజీవ్ వికాస పథకంలో చేరాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి కల్పించడానికి ప్రభుత్వం 4 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని, ఇందులో 60 నుండి 80 శాతం వరకు రాయితీ లభించనుందన్నారు. రాజీవ్ యువ వికాస పథకం కోసం దరఖాస్తు చేసుకోదలచిన వారు తప్పకుండా ఆధార్ కార్డు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, పాన్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటో, బ్యాంకు బుక్, వ్యక్తిగత ఫోన్ నెంబర్ తదితర వివరాలను జత చేస్తూ తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబంలో ఒకరికి రాజీవ్ యువ వికాస పథకం లభించే అవకాశం ఉందన్నారు. ఇందులో ప్రధానంగా ఎడ్లు బండ్లు, ఆయిల్ ఇంజన్, పంప్ సెట్, ఎయిర్ కంప్రెసర్, పత్తి సేకరణ యంత్రం, వేరుశనగ మిషన్, వర్మీ కంపోస్ట్, ఆయిల్ ఫామ్ పంట, గేదెలు, ఆవులు, డైరీ ఫామ్, పిండి గిర్ని, హొటల్ నిర్వహణ, లేడీస్ కార్నర్, పేపర్ ప్లేట్ల తయారీ, అగర్బత్తుల తయారీ, మెడికల్ అండ్ జనరల్ స్టోర్, మటన్ షాప్, పాన్ షాప్, చీరల వ్యాపారం వంటి 75 రకాల మార్గాలను ఎంచుకోవడానికి వీలుందని, నిరుద్యోగ యువత తప్పకుండా తమ వివరాలను ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకొని రాజీవ్ యువ వికాస పథకాన్ని పొందాలని పిఏసి చైర్మన్ అరికపూడి సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భవానిపురం కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయండి

**ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి వినతి**



**శేరిలింగంపల్లి, మార్చి 25 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధి భవానిపురం కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాల్సిన అవసరం ఉందని కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు బిజెపి నేత, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డికి విన్నవించుకున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు విక్రమ్ కి భవానిపురం కాలనీ అసోసియేషన్ సభ్యులు, భాజపా సీనియర్ నేత కసిరెడ్డి భాస్కర్ రెడ్డి నేతృత్వంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కసిరెడ్డి భాస్కర్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ భవానిపురం కాలనీ పరిధిలో పలు సమస్యలు నెలకొని ఉన్నాయని, ప్రధానంగా మౌలిక సదుపాయాల కల్పన ఆశించినమేర జరగలేదని వారన్నారు. భవానిపురం లో మౌలిక సదుపాయాలైన రోడ్లు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, వర్షపు నీటి ప్రవాహానికి నాలాల నిర్మాణం, మంచినీరు తదితర అవసరాల కొరత ఉందని, వీలైనంత త్వరగా వాటి పరిష్కారానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కృషి చేయాలని తాము కోరడం జరిగిందన్నారు. కాగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి వ్యక్తిగత సహాయకుని ద్వారా భవానిపురం కాలనీ అసోసియేషన్ ప్రతినిధులకు ఎంపీ స్పష్టమైన హామీని ఇచ్చినట్లు వారు తెలిపారు. వీలైనంత తొందరలో ప్రత్యేక నిధులను కేటాయించి మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ఇతరత్రా అవసరాలను సైతం పునరుద్ధరించనున్నట్లు ఎంపి విశ్వేశ్వర్ రెడ్డి హామీని ఇచ్చారని కసిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భవానిపురం అసోసియేషన్ ప్రతినిధులు రఘునందన్ రెడ్డి, కె. లక్ష్మీకాంత్ రెడ్డి, ఎ. పర్వత రెడ్డి, కె. సందీప్, కెవి రాఘవులు, కె. ప్రకాష్ రావు, దయాకర్ రెడ్డి, విజయసారధి, జె. శివన్న తదితరులు పాల్గొన్నారు.

# పంటల నాణ్యతల్లో తీసుకోవలసిన అంశాలపై రైతులకు అధికారుల అవగాహన

**యాచారం, జనవరి 25 (జనంసాక్షి):** పంటల్లో నాణ్యతలో తీసుకోవ లసిన అంశాలపై రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. మండల పరిధిలోని చౌదర్‌పల్లి రైతు వేదిక వద్ద రైతు నేస్తం కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని జిల్లా వ్యవసాయ అధికారి నరసింహారావు, వ్యవసాయ అధికారి హరినాథ్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ప్రత్యక్ష ప్రసారంలో రైతులు పాల్గొని వీక్షించారు. ప్రత్యక్ష ప్రసారం అనంతరం వేసవి దుక్కులపై రైతులకు అవగాహన కల్పించే సంభాషించారు. దుక్కులు దున్నడంలో మెలకువలు పాటించాలని నానో ఎరువుల వాడకం వల్ల వేసవి దుక్కుల పంటల్లో అధిక దిగుబడులని పొందవచ్చు అని రైతులకు వివరించారు. వేసవి దిక్కుల సాగులో రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని రైతులకు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి రవినాద్ , వ్యవసాయ విస్తరణ అధికారి రాధమ్మ, వసంత, రమేష్, సంతోష్ కుమార్‌లు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

**బొంరాస్ పేట, మార్చి 24(జనం సాక్షి):** మండల పరిధిలోని ఏర్పుమళ్ళ గ్రామ శివారులోని కాకరవాణి ప్రాజెక్టు రోడ్డు సమీపంలో 9వ వార్షికోత్సవం సందర్భంగా లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వాహకులు పుట్ట అనంతయ్య నిర్వహించారు. ఉదయం స్వామి వారి జల్దీ కార్యక్రమం శివసత్తుల పూనకాలతో దేవాలయం వరకు తీసుకువచ్చారు. గణపతి,నవగ్రహ పూజ, హోమము అనంతరం స్వామివారి అభిషేకం, లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం నిర్వహించారు.భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు పాడైన పంటలకు నష్టపరిహారం

**స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకెళ్తా మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి**

**మోమిన్ పేట మార్చి 24 (జనం సాక్షి) :** మండలంలోని ఎన్కతల రామ్నాథ్ గుడిపల్లి గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి మండల వ్యవసాయ అధికారులతో పాటు సోమవారం పంట పొలాల్లో సందర్శించి రైతుల బాధలు విన్నారు ఇటీవల మండలం లో వాడగండ్ల వర్షం పడటం వల్ల ఉలిగడ్డ, మక్కజొన్న, టమాటా, అరటితోట,పంటలు చాలా దెబ్బతినడం జరిగింది. చేతికి వచ్చిన పంట ఒక్కసారిగా వర్షం కారణంగా పాడైనందున రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. కావున వారిని కలిసి ఇట్టి విషయన్ని వికారాబాద్ శాసనసబాపతి అయినా గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జయప్రకాష్ ఏ ఈ ఓ లు పెంటయ్య అనిత రామ్నాథ్ గుడిపల్లి మాజీ సర్పంచ్ రాజశేఖర్ యాదవ్ అధికారులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# శ్రీ పానకాల లక్ష్మీనరసింహస్వామి దేవాలయ షెడ్డు నిర్మాణంను ప్రారంభించిన మాజీ సర్పంచ్ అశోక్ యాదవ్ దంపతులు

**రాజేంద్రనగర్,మార్చి24(జనంసాక్షి)** గుంటూరు జిల్లా మంగళగిరి శ్రీ పానకాల లక్ష్మీనర సింహస్వామి వారి దేవస్థానానికి షెడ్డు నిర్మాణం దాతగా గండిపేట్ మండ లం మాజీ సర్పంచ్, గండిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం ప్రసన్న అశోక్ యాదవ్ దంపతులు తమ భక్తిని చాటుకు న్నారు.సోమవారం ఆలే అర్చకులు, కుటుంబ సభ్యులతో కలిసి షెడ్డు నిర్మాణం ను ఆయన ప్రారంభించారు. శ్రీ పానకాల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి భక్తులు దర్శనానికి వెళ్ళే మార్గం లో ఎండా వానలకు భక్తులు ఇబ్బందులు పడుతున్నట్టు గుర్తించిన అశోక్ యాదవ్ భక్తుల క్యూ లైన్ లలో షెడ్డు ను ఆయన తండ్రి క్యాతం వెంకటయ్య యాదవ్ జ్ఞాపకార్థంగా షెడ్డు నిర్మాణంను తన సొంత నిధులతో ఏర్పాటు చేయించానని ఆయన తెలిపారు.

# ఉద్యోగ నోటిఫికేషన్ ను సద్వినియోగం చేసుకోండి

**షాద్ నగర్ (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకై రంగారెడ్డి జిల్లాలోని ఫరూక్ నగర్ మండల పరిధిలోని అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరనైనదని మాతృభూమి పట్టణ మహిళా స్వశక్తి సమైక్య బృందం ఒక ప్రకటనలో తెలిపారు తేదీ 25/3/2025 మంగళవారం నుండి తేదీ 29/3/2025 శనివారం వరకు అభ్యర్థులు తమ ఆధార్ ఇతర ధ్రువీకరణ పత్రాలతో పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని మాతృభూమి పట్టణ మహిళా స్వశక్తి కార్యాలయంలో సమర్పించాలని అర్హతలు ఆఫీసు సబార్డినేటుకు పదవ తరగతి వాచ్మెన్ పోస్ట్ కు పురుష అభ్యర్థులు మాత్రమే పదవ తరగతి ఫెయిల్ సానిటరీ వర్కర్ పోస్టులకు పదవ తరగతి ఫెయిల్ వయసు 18 నుండి 45 సంవత్సరాల వయసులోపు సమీప గ్రామాల స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# దమ్మాయిగూడ మున్సిపల్ పరిదిలో తైబజార్ వేలం

**కీసర , మార్చి 24(జనం సాక్షి):** దమ్మాయిగూడ పురపాలక సంఘం పరిధిలోని 2025-2026 సంవత్సరమునకు గాను తైబజార్ వేలం మంగళవారం రోజున, తేది 25 ఉదయం 11:30 లకు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించబడును. కావున వేలం లో పాల్గొను ఆసక్తి గల అభ్యర్థులు ఉదయం 9:00 గంటల నుండి 10:30 వరకు దరఖాస్తు ఫీజు రూపాయలు ఒక వెయ్యి , దారావత్తు రూపాయలు 1 లక్ష 50 వేలు చెల్లించి, ఉదయం 11:30 నిమిషాలకు నిర్వహించు వేలం పాటలో పాల్గొనవచ్చునని మున్సిపల్ కమిషనర్ నాగమణి మీడియా ద్వారా తెలియజేసారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**శామీర్ పేట (జనం సాక్షి) :** అలియాబాద్ గ్రామంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు, గ్రామ మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి పాలభిషేకం చేశారు. మంగళవారం ఈ సందర్భంగా కంఠం కృష్ణారెడ్డి మాట్లాడుతూ..సోమ వారం అసెంబ్లీలో మంత్రి శ్రీధరబాబు అలియాబాద్ పేరు కేంద్రంగా బిల్లు పాస్ చెయ్యడం పట్ల కాంగ్రెస్ పార్టీకి గ్రామాల పట్ల ఉన్న అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నందుకు కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి తెలియ జేసినట్లు అన్నారు. అలియాబాద్ మునిసిపల్ కావడానికి ప్రత్యేకంగా కృషి చేసిన మేడ్చల్ మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి. హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రష్ యాదవ్, రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అలియాబాద్ కాంగ్రెస్ అధ్యక్షుడు టి.యాదగిరి, బి. మల్లేష్, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి రాము, జి నాగమల్ల రెడ్డి, పి. అశోక్, ఎం.ప్రకాష్ గౌడ్, రాంచేందర్ రెడ్డి పి. శ్రీనివాస్, టి నర్సింగరావు టి శివ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ సరూర్నగర్ సర్కిల్ ఎస్ఈని కలిసిన కార్పొరేటర్



**హయత్ నగర్, మార్చి 25 (జనం సాక్షి) :** మన్సూరాబాద్ డివిజన్ ఆటోనగర్‌లోని విద్యుత్ శాఖ సరూర్నగర్ సర్కిల్ కార్యాలయంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) మాధవ్ రెడ్డి ని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కలిసి వేసవి కాలం దృశ్యం డివిజన్ లోని సమస్యలను వివరించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ లోని హయత్ నగర్ లోని శ్రీ సాయి గణపతి నగర్ కాలనీ లో నూతనంగా నిర్మించుకున్న కమిటీ హాల్ లోనికి రాక పోకలకు, రోడ్డుపై ప్రయాణించే వారికి చాలా ఇబ్బందికరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ ని మరొక చోటుకు మార్చాలని విజ్ఞప్తి చేశారు. హయత్‌నగర్‌లోని శివారు ప్రాంతమైన మదర్ డైరీ వెనకాల నూతనంగా ఏర్పాటైన శ్రీ కృష్ణ నగర్ కాలనీలో దాదాపు 30 నుండి 50 వరకు ఇల్లు నిర్మించుకున్నారని ఒక ట్రాన్స్ఫార్మర్ ఉండడంతో వేసవికాలం కావడంతో లోవోల్టేజ్ సమస్య ఏర్పడుతుందని వెంటనే మరొక కొత్త ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయాలని ఎస్ఈ కి విజ్ఞప్తి చేశారు. సూపరింటెండెంట్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులను పంపించి సమస్యను త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు ఏడిఈ విజయ భాస్కర్ పాల్గొన్నారు.

# అత్తాపూర్ జిల్లా పాఠశాల అభివృద్ధికి దాతలు ఆర్థిక సహకారం అందించాలి

### ఎంఈఓ శంకర్ రాథోడ్



**రాజేంద్రనగర్,మార్చి25(జనంసాక్షి)** ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతలు ఆర్థికంగా సహకారం అందించాలని రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ అధికారి శంకర్ రాథోడ్ పేర్కొన్నారు. మంగళవారం అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాలుగు తరగతి గదులను విద్యార్థిని విద్యార్థులకు మూత్రశాలలను నిర్మించి అందించిన ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్ సంస్థను వారి ఆర్థిక సహాయంతో, రౌండ్ టేబుల్ ఇండియా చారిటబుల్ ట్రస్ట్ వారితో నిర్మించినందు లకు పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రీలత, ఎంఈఓ శంకర్ రాథోడ్, కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్‌లు ప్రశంసించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పాఠశాలకు అదనపు తరగతి గదులు, పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణం అవసరం ఉన్నాయని భవిష్యత్తులో వాటిని కూడా పూర్తి చేయాల్సిన బాధ్యత తీసుకోవాలని ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్ రౌండ్ టేబుల్ చారిటబుల్ ట్రస్ట్ వారిని ఎంఈఓ కోరారు. ఈ సందర్భంగా ఫ్రాక్లిన్ టెంపుల్ టన్ ప్రతినిధి నాగలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణగా చదువుకొని మంచి ఫలితాలు సాధించినప్పుడే మీకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అందిస్తామని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్ ప్రతినిదులు గౌరవ్, నాగలక్ష్మి, రౌండ్ టేబుల్ ఇండియా చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు మక్సుద్ అహ్మద్, చైతన్య, హర్షిత్, లోకేష్, సీతారాం, రాజేంద్రనగర్ మండల టిఆర్టి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సాగర్ పాఠశాల ఉపాధ్యాయులు విజయ బేగం, సాయి ప్రసాదరావు, రోజా రాణి, సుజాత, జ్యోతి, జకీరాబేగం, రంగారెడ్డి పాల్గొన్నారు.

# లక్ష్మీదేవునిపల్లి ప్రాజెక్టు నిర్మించడమే కాంగ్రెస్ ధ్యేయం

- **అభివృద్ధిని చూసి కండ్లు మండుతున్నాయి : మాజీ ఎంపీటీసీ సత్యంరెడ్డి**



జిల్లేడు చౌదరి గూడా/ జనం సాక్షి: రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరిగుడా మండల పరిధి చుట్టుపక్క గ్రామంలో భూగర్భ జేలలు అడుగంట్టుకు పోతున్నాయి. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఏమిచేయలేని వారు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకోసం ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడం పట్ల ఆర్షం వేక్యం చేస్తున్నారు. అది చూసి ఓర్వలేకనే కడుపుబరం లేస్తుందని సత్యం రెడ్డి ఆరోపించారు. ఏనాడైనా ప్రాజెక్టు గురించి టిఆర్ఎస్ నాయకులు అసెంబ్లీలో మాట్లాడారా? ఇప్పుడున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ అంశాన్ని అసెంబ్లీలో లేవనెత్తి ప్రాజెక్టు కట్టి తీరాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు సోయిలేని దద్దమ్మలు ఎన్ని మాటలు అయినా మాట్లాడు తారు వారి మాటలు పట్టించుకోవద్దని సత్యం రెడ్డి ఆరోపించారు. అదేవిధంగా రావిరాల కాంగ్రెస్ పార్టీ యువజన పార్టీ నాయకుడు భాస్కర్ టిఆర్ఎస్ నాయకులపై విరుచుకుపడ్డారు వారి చేతగానితనాన్ని మరోసారి నేర్పించినట్లు అయిందని ఆరోపించారు.

## రాజీవ్ యువ వికాస్ పథకాన్నిసద్వినియోగం చేసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, మార్చ్ 25 (జనం సాక్షి) :** ఎస్సీ .ఎస్టీ బీసీ. మైనార్టీ యువతకు రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్దికాలానికే ఉద్యోగాలతో పాటు ఉపాధి కల్పనపై దృష్టి పెట్టిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ. 10 లక్షలకుపెంపు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పేదలకు సన్న బియ్యం పంపిణీ వంటి పథకాల అమలుకు రేవంత్ సర్కార్ సన్నద్ధంమైందన్నారు. రాజీవ్ యువ వికాస్ ఈ నెల నుండి వచ్చే ఏప్రిల్ 5 వరకు ఈ పథకానికి దరఖాస్తు చేసుకొని ఉపాధిపొందాలని అయినా కోరారు

## సమస్యల పరిష్కారానికి సిటిజెన్ కాలనీ వాసులు ఎమ్మెల్యేకి వినతి



**అల్వాల్, మార్చి 25(జనంసాక్షి):** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ సిటిజెన్ కాలనీ వాసులు ఎమ్మెల్యే కార్యాలయం కు వెళ్లి కాలనీలో ఉన్న పలు సమస్యలను వివరించారు ముఖ్యంగా మురుగు నీటి పారుదల సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటుగా ఐరన్ విద్యుత్ స్తంభాల వల్ల వర్షం పడినప్పుడు షార్ట్ సర్క్యూట్ అవుతుందని సిమెంట్ స్తంభాలను వేయాలని కోరారు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించమని కోరారని కాలనీ వాసులు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉత్తమ సేవా రత్న అవార్డు గ్రహీత నార్ల సురేష్ శ్రీనివాస్ సులోచన శారద వంశీకృష్ణ భవాని హిందూ పాల్గొన్నారు

## బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఉపయోగపడతాయి : కొలను హనుమంత రెడ్డి

**కుత్బుల్లాపూర్ మార్చి 25 (జనం సాక్షి):** వేసవి కాలంలో బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఎంతో ఉపయోగ పడతాయని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలను హనుమంత రెడ్డి అన్నారు. మంగళవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బహదూర్ పల్లి లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణమూర్తి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హనుమంత రెడ్డి మాట్లాడుతూ సహృదయంతో బాటసారిలో దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేసిన కృష్ణమూర్తిని ఆయన అభినందించారు. సేవా కార్యక్రమాలు చేసే ప్రతి ఒక్కరిని తాను ప్రోత్సహిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసి గారి శ్రీనివాస్, రంగయ్య, కొలను రాజశేఖర్ రెడ్డి, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27న కూరగాయల సంత తైబజార్ బహిరంగ వేలంపాట

### పంచాయతీ కార్యదర్శి రాజేష్



బొంరాస్ పేట, మార్చి 25(జనం సాక్షి): మండల పరిధిలోని తుంకిమేట్ల గ్రామంలో ప్రతి ఆదివారం కొనసాగుతున్న వారాంతపు కూరగాయల సంతకు సంబంధించి 2025-2026 సంవత్సరానికి గాను తైబజార్ బహిరంగ వేలంపాట ఈనెల 27న గురువారం ఉదయం 11 గంటలకు రైతు వేదిక భవనంలో నిర్వహించడం జరుగుతుందని గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్ తెలిపారు. వేలంపాటలో పాల్గొనేవారు వేలంపాటకు గంట ముందుగా రూ. 3,000 డిపాజిట్ సొమ్ము చెల్లించలన్నారు. ఇతర వివరాలకు గ్రామ పంచాయతీ కార్యాలయ పని వేళలో సంప్రదించాలన్నారు.

## రూ. 5.11 లక్షలకు తైబజార్‌ను దక్కించుకున్న వినోద్ స్వామి



**మర్పల్లి మార్చి 25 (జనంసాక్షి):** మర్పల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆవరణ నందు మంగళవారం నాడు తైబజార్ వేలంపాట నిర్వహించారు. వేలం పాట నలుగురు పాల్గొన గ్రామానికి చెందిన వినోద్ స్వామి 5 లక్షల 11 వేల రూపాయలకు మర్పల్లి తై బజార్ ను దక్కించుకున్నాడు. ఏప్రిల్ ఒకటి నుండి మార్చి 31, 2026 వరకు ఒక సంవత్సరం పాటు రవాణా వాహనదారుల, కూరగాయల మార్కెట్, వ్యవసాయ మార్కెట్ యార్డు, గ్రామంలో ఏవైనా వస్తువులు తీసుకొచ్చే వాహనదారుల నుండి నిబంధనల ప్రకారం డబ్బులు వసూలు చేసుకోవచ్చు మర్పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడెం రాములు యాదవ్, గూడెం శేఖర్ యాదవ్, మర్పల్లి మాజీ సర్పంచ్ పాండు నాయక్, సర్వేశ్వర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మెను ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి

### పాఠశాలను సందర్శించిన ఎంఈఓ హరిలాల్



**బొంరాస్ పేట,మార్చి 25 (జనం సాక్షి):** మండల పరిధిలోని భోజన్నగడ్డతండా ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మండల విద్యాధికారి హరిలాల్ సందర్శించారు. అనంతరం విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి, పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ అందరూ విద్యార్థులకు కచ్చితంగా ఆఫర్ ఐడి కార్డులు జనరేట్ చేయాలని, మధ్యాహ్న భోజన విషయంలో మెనూ ప్రకారం వారానికి మూడు రోజులు గుడ్లు పెట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, సిఆర్పి సోమ్లా విద్యార్థులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్ మార్చి 25 (జనం సాక్షి)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని మెట్ కాని గూడ, రాజీవ్ గాంధీ నగర్ లో గల బంగారు మైసమ్మ తల్లి బోనాల ఉత్సవాలలో డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీనివాస్, యాదిరెడ్డి, పరశ శ్రీనివాస్ యాదవ్, వేణుగోపాల్ రెడ్డి, గోపాల్ యాదవ్, మంజునాథ్, గణేష్, సుందరాజు, జగన్, మురుగేష్ తదితరులు పాల్గొన్నారు.